## వైడ్ ఆప్షన్ తో... వైల్డ్ గా దోచేస్తున్న

# అంతర్రాష్ట్ర కేటుగాడు



- పెట్రోల్ బంకుల్లో సిబ్బందిని మభ్యపెట్టి మోసాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్,రిమాండ్


జాతీయ తెలుగు దినపత్రిక



# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

శుక్రవారం మే 30 2025 www.prajajyothinews.com పేజీలు :10




# ఇందిరమ్మ ఇండ్లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ : త్రిపాఠి

చండూరు మే 29 (ప్రజా జ్యోతి) గత పది సంవత్సరాల నుండి ఇల్లు లేక గుడిసెలో నివసిస్తున్నామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇందిరమ్మ పథకం కింద తమకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం సంతోషంగా ఉందని చండూరు మండలం ఉడతలపల్లికి చెందిన కుక్కల బొజ్జమ్మ ,ఓంకార్ లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో చెప్పారు. జిల్లా కలెక్టర్ గురువారం చండూరు మండలం, ఉడతల ప ల్లి గ్రామాన్ని సందర్శించి నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను ఆకస్మిక ంగా తనిఖీ చేసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కుక్కల బొజ్జమ్మ ,ఓంకార్లతో

## మాడుగులపల్లి చెక్ పోస్ట్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



- జిల్లాలో ప్రత్యేక చెక్ పోస్ట్ లను ఏర్పాటు
- ప్రతి వెహికల్ ను క్షుణ్ణంగా తనిఖీ చేయాలి
- పశువులను అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

నల్గొండ మే 29,(ప్రజా జ్యోతి)రానున్న బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల అక్రమ రవాణాను అరికట్టడానికి జిల్లాలో ప్రత్యేక చెక్ పోస్ట్ లను ఏర్పాటు చెయ్యాలనిఎస్పీ అన్నారు. అలాగే పశువుల అక్రమ రవాణా జరుగకుండా అప్రమత్తంగా ఉండాలనీ సిబ్బందినీ ఆదేశించారు. విధుల్లో అప్రమత్తంగా ఉంటూ ప్రతి వెహికల్ ను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అన్నారు. జిల్లాలో చెక్ పోస్టుల వద్ద 24 గంటలు పోలీసు సిబ్బంది పర్యవేక్షిస్తూ, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చెయ్యాలని ఎవరైనా చట్టవిరుద్ధంగా పశువులను అక్రమ రవాణా చేయడానికి

## రైతును రాజును చేసేందుకు...

# రైతుల వద్దకే శాస్త్రవేత్తలు పోగ్రాం

నూతన సాంకేతిక పరిజ్ఞానం, యాంత్రికరణ భూసార పరీక్షలతో రైతుకు తోడ్పాటు

అధిక దిగుబడిపై రైతుకు అవగాహన

యాద్గార్ పల్లి సమావేశం లో శాస్త్రవేత్తలు



## రైతుల మేలు తలవండి..

# కీడు తలపెట్టకండి...!

-రైతులకు నాణ్యమైన విత్తనాలు అమ్మాలి

- అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు

-జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్



# కోర్టు దగ్గర ఆర్టీసీ బస్ స్టాప్ ను వెంటనే ఏర్పాటు చేయాలి

## ఐలు జిల్లా కార్యదర్శి మామిడి వెంకట్ రెడ్డి డిమాండ్




**రామన్నపేట మే 29 ప్రజా జ్యోతి** రామన్నపేట కోర్టు వద్ద ఆర్టీసీ బస్ స్టాప్ ను వెంటనే ఏర్పాటు చేయాలని ఆలిండియా లాయర్స్ యూనియన్ ఐలు జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి వెంకట్ రెడ్డి ఆర్టీసీ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. నిత్యం రామన్నపేట కోర్ట్ కాంప్లెక్స్ వద్ద సీనియర్ సివిల్ జడ్జి,ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి, కోర్టులకు వచ్చే ఉద్యోగులు, క్లైంట్లు, వందల సంఖ్యలో వస్తున్నారని, బస్ స్టాప్ లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. అనేకసార్లు విన్నపాలు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఆర్టీసీ రీజినల్ మేనేజర్ చొరవ తీసుకొని వెంటనే బస్ స్టాప్ ను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు కోర్టుల దగ్గర స్టాప్ లేకపోవడంతో బస్టాండ్ దగ్గర దిగి మళ్ళీ వెనక్కి నడుచుకుంటూ మరియు ఆటో కి రావడం ద్వారా కోర్టుకు టైం కు రాలేకపోతున్నారని వెంటనే ఆర్ఎం రీజినల్ మేనేజరు చొరవ తీసుకొని బస్ స్టాప్ ను ఏర్పాటు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐ లు) జిల్లా ఉపాధ్యక్షులు పాల్వంచ జగతయ్య, నాయకులు యాదాసు యాదయ్య, గడ్డం నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# రాయితీపై అందుబాటులో జీలుగ విత్తనాలు



**పాలక వీడు, మే 29( ప్రజా జ్యోతి ):** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయశాఖ తరపున రైతు లకు పచ్చిరొట్ట పైరు విత్తనాలు అయినటు వంటి జిలుగ విత్తనాలను రాయితీ పై అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి కళ్యాణ్ చక్రవర్తి తెలిపారు.పాలక వీడు మండలానికి 18 క్వింటాళ్లు రావడం జరిగిందని, 30 కేజీల పూర్తి ధర 4275 రూపాయలని, ప్రభుత్వ%శీ% 50 శాంత రాయితీ పోను, రైతు మిగిలిన 50శాతం నగదు అనగా రూ.2137.50 రూపాయలు చెల్లించాలని అన్నారు. జీలుగ విత్తనాలు కావాల్సిన రైతులు తమ యొక్క భూమి పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకుని మండల వ్యవసాయ అధికారి ,పాలకీడు ఆఫీసును సంప్రదించాలని పేర్కొన్నారు. పచ్చిరొట్ట జీలుగ ను ఉపయోగించడం వలన అనేక లాభాలు ఉన్నాయనీ, వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇది భూమికి సేంద్రియ పోషకాలను అందిస్తుందని, నత్రజని, భాస్వరం, పొటాష్ వంటి పోషకాలను అందిస్తుందని, దిగుబడులను పెంచుతుందని అన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్



**మునుగోడు:మే, 29, (ప్రజా జ్యోతి )న్యూస్.** మండలంలోని సింగారం గ్రామానికి చెందిన కుంభం దయాకర్ రెడ్డి వాణి దంపతుల కుమారుడు కుమార్తెల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం స్థానిక మండల కేంద్రంలోని స్థానిక పి.ఆర్.ఆర్ గార్డెన్ లో గురువారం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి విజయ్,విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూడిద మల్లికార్జున్ , జాజుల ప్రభాకర్,వీరమల్ల కార్తీక్,వీరమల్ల విక్రమ, ఇంద్రసేనారెడ్డి, (టి యూడబ్ల్యూ జే) 143, కమిటీ సభ్యులు, మరియు, నరేష్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల మేలు తలవండి.... కీడు తలపెట్టకండి...!

### -రైతులకు నాణ్యమైన విత్తనాలు అమ్మాలి

### - అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు

### -జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్



**మిర్యాలగూడ, మే 29,( ప్రజాజ్యోతి ):** దేశానికి రైతే వెన్నెముక అలాంటి రైతుకు మేలు చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, నాణ్యతలేని విత్తనాలు పురుగుమందులు అంటగట్టి కీడు తలపెట్టొద్దని అన్నారు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రావణ్ కుమార్. మిర్యాలగూడ మండల రైతు వేదిక లో గురువారం మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని ఇన్పుట్ డీలర్లను వానాకాలం సీజన్లో సమాయత్త పరుస్తూ నిర్వహించిన ఓరియంటేషన్ మీటింగ్ కు శ్రవణ్ కుమార్ హాజరై మాట్లాడారు.డీలర్లు అందరూ రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉంచాలన్నారు. విత్తనాలు కొన్న ప్రతి రైతుకు రసీదు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. నకిలీ విత్తనాలువిక్రయించినట్లయితే వారిపై శాఖా పరమైన కఠిన చర్యలు తీసుకోవడంజరుగుతుందని హెచ్చరించారు. డీలర్లు రైతుల పట్ల అప్రమత్తంగా ఉండి వారికి నాణ్యమైన విత్తనాలు అందే విధంగా చూసుకోవాలని కోరారు. విత్తనాలు ఎమ్మార్పీ ధరకు మించి అమ్మ రాదని, ఎరువులు ఈపాస్ మెషిన్ ద్వారా మాత్రమే విక్రయాలు నిర్వహించాలన్నారు. వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడుఅప్రమత్తంగా ఉండాలనిసూచించారు నకిలీ విత్తనాలు పెడదారి కట్టేందుకు సరిహద్దుల్లో చెక్ పోస్ట్ లు కూడా నిర్వహిస్తున్నామన్నారు. డీలర్లు అందరూ తమ షాప్ లలో విక్రయ ధరల బోర్డులను విధిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోమిర్యాలగూడ ఇంచార్జ్ ఏడిఏ సైదా నాయక్, ఇన్చార్జ్ ఏ డి ఏ మిర్యాలగూడ మండల వ్యవసాయ అధికారి మాడుగులపల్లి శివరాం కుమార్,దామరచర్ల మండలం వ్యవసాయ అధికారి విశ్వం, అడివిదేవులపల్లి మండల అధికారి సరిత, వేములపల్లి మండల వ్యవసాయ అధికారి కిషోర్ నాయక్, మరియు డివిజన్ పరిధిలోని డీలర్లు, ఏఈవోలు రమేష్ నాయక్,షఫీ,జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ఉపాధి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నేడు కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి

### - తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య పిలుపు




**భువనగిరి,రూరల్ మే 29 (ప్రజాజ్యోతి)** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యల,పరిష్కారం కోసం చట్ట పరిరక్షణ కోసం నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్నధర్నాలో ఉపాధి హామీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య పిలుపునిచ్చారు. గురువారం భువనగిరిమండల పరిధిలోని ముస్త్యా లపల్లి గ్రామంలో,ధర్నాను జయప్రదం చేయాలని కూలీలతో కలిసి కరపత్రమును ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా అంజయ్యపాల్గొని మాట్లా డుతూ సంవత్సరానికి 200 వందల రోజుల పని దినాల కోసం,రోజు కూలీ ఆరువందల కోసం, చట్టంలో ఉన్న హామీలు అన్ని అమలు చేయాలని, వేతనాలు వారం వారం ఇవ్వాలని,ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని,ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నేడు,అనగా 30వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాలు ఉపాధి హామీ కార్మికులు,వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేసి చట్టాన్ని పరిరక్షించుకోవాలనిఅంజయ్య తెలియజేశారు.ఈ కార్య క్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కళ్లెం లక్ష్మీ నరసయ్య, వ్యవసాయ కూలీలు బోడ అంజయ్య గంటెపాక బాలయ్య,పసునాది కిష్టయ్య,బోడ ఉపేంద్ర గంట పాక అంజమ్మ,పసనాది లక్ష్మి, చిట్యాల యాదమ్మ పసనాది లావణ్య,సురపంగా రేణుక,వడ్డే ఆగమ్మ, గడ్డం జయమ్మ, పసునాది మనమ్మ, పల్లపు లక్ష్మి,కళ్లెం సోలేమాన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజును చేసేందుకు....రైతుల వద్దకే శాస్త్రవేత్తలు పోగ్రాం

### నూతన సాంకేతిక పరిజ్ఞానం, యాంత్రికరణ భూసార పరీక్షలతో రైతుకు తోడ్పాటు అధిక దిగుబడిపై రైతుకు అవగాహన యాద్గార్ పల్లి సమావేశం లో శాస్త్రవేత్తలు



**మిర్యాలగూడ, మే 29,( ప్రజాజ్యోతి ):** రైతును రాజుని చేసేందుకు వ్యవసాయ శాస్త్రవేత్తలు కృషి చేసేందుకే రైతు వద్దకు శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పలువురు శాస్త్రవేత్తలు అన్నారు. వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రయోగశాల నుంచి భూమికి అనే నినాదంతో జిల్లా వ్యాప్తం గా ఈ నెల 29 నుంచి జూన్ 12వ తేదీ వరకు రైతుల వద్దకే వ్యవసాయ శాస్త్రవేత్తలు కార్యక్రమంనిర్వహిస్తున్నట్లు గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం (కెవికే )సస్య రక్షణ శాస్త్రవేత్త డి.ఆదర్శ్ అన్నారు. గురువారం మండలంలోని యాద్గార్ పల్లి,కొత్తపేట గ్రామాలలో రైతులతో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హైదరాబాదు నుండి ఐ.సి.ఏ.ఆర్ శాస్త్రవేత్తలు, కేవికే-గడ్డపల్లిశాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు బృందాలుగా ఏర్పడి గ్రామాలలో రైతులతో ముఖాముఖి కార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేవీకే సస్య రక్షణ శాస్త్రవేత్త డి ఆదర్శ్ మాట్లాడుతూ వానకాలం కి అనువైన పంటలు, అధిక దిగుబడినిచ్చే విత్తన రకాలు, ఎరువుల యాజమాన్య పద్ధతలు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, యాంత్రీకరణ, భూసార పరీక్షలు, డ్రోన్ వినియోగం, తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. అలాగే నేరుగా విత్తే వరి సాగు గురించి వివరించా రు.కేవీకే పట్టు విభాగ శాస్త్రవేత్త టి.మాధురి మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు ఒకే పంట పై ఆధార పడకుండా ఇతర మార్గాలైన పట్టు పరిశ్రమ పై మొగ్గు చూపాలని కోరారు. అలాగే భారతదేశంలో 50 శాతానికి పైగా జనాభా వ్యవసాయం పైన ఆధారపడి ఉందని కావున వ్యవసాయంలో తీసుకువచ్చే కొత్త శాస్త్రీయ పద్ధతులను రైతులు ఉపయోగిస్తే ఎంతోలాభదాయకమన్నారు. నార్మ్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ జి ఆర్ రామకృష్ణ మూర్తి మాట్లాడుతూ భారత జనాభా రోజు రోజుకి పెరిగిపోవడం వలన ఆహార భద్రతపై కేంద్రం దృష్టి సారించి రైతులకు ఉపయోగపడే స్కీములను,సబ్సిడీలను అందిస్తుందన్నారు. రైతులు అందరూ కేవలం ఒకే పంట పై ఆధార పడకుండా సమగ్ర వ్యవసాయ విధానం లో భాగంగా వరితో పాటు, కూరగాయలు, పండ్ల మొక్కలు, పెరటి కోళ్లు, పశువులు, చేపల పెంపకం చేయడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చన్నారు. మరో శాస్త్రవేత్త డాక్టర్ బి నిర్మల మాట్లాడుతూ రైతులు హానికరమైన పురుగుమందులు,ఎరువులను వాడకుండా సేంద్రియ, ప్రకృతి వ్యవసాయ విధానాలు పాటిస్తూ తక్కువ ఖర్చుతో పర్యావరణానికి ఎలాంటి హాని లేకుండావ్యవసాయం చేయాలని సూచించారు. శాస్త్రవేత్త డాక్టర్ కె యన్ యామిని మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయం చేసి వాతావరణానికి కాలుష్యం లేకుండా పంటలు పండించే విషయాలను క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రమేష్,హిమబిందు,సైదులు గ్రామ పెద్దలు గాయం ఉపేందర్ రెడ్డి,వెంకటయ్య, వెంకట్ రెడ్డి, మహబూబ్ అలీ, ఎల్లయ్య, రంగయ్య, పవన్ కుమార్, రైతులు పాల్గొన్నారు.



# వానాకాలం ప్రారంభం అవుతున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు చేపట్టాలని

## - రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశాలు జారీ



**భువనగిరి,మే 29 (ప్రజాజ్యోతి)** గురువారం మినీ మీటింగ్ హాల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.వానాకాలం మదలైనందున్న సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా పాఠశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అంతకంటే ముందే అన్ని పాఠశాలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి శానిటేషన్ చేయించాలన్నారు. డ్రైనేజీలు వాగులు వంటివి పొంగకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు.జిల్లా పరిధిలోని అన్ని ఆరోగ్య కేంద్రాలు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,జిల్లా ఆసుపత్రులలో మలేరియా,డెంగ్యూ విరేచనాలు,టైఫాయిడ్ వంటి వ్యాధులకు అవసరమైన ఔషధాలు,పరీక్షా కిట్లు, ఇతర సామాగ్రి నిల్వ చేయాలని సూచించారు. అలాగే గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలనీ, అన్ని పాఠశాలలు, కార్యాలయాలు మరియు ప్రభుత్వ భవనాల్లో నీరు నిల్వ ఉండే ప్రదేశాలను పరిశీలించి వాటిని శుభ్రం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దోమల కుట్టకుండ నీటి నిల్వ ఉంచకుండా తొలగించా లన్నారు.అలాగే సబ్ యూనిట్ ఆఫీసుర్లు అందరు సమయా నికి ఫాగింగ్,స్ప్రే లాంటి చర్యలు తీసుకోవాలని తెలిపారు.కీటకాల ద్వారా వ్యాపించే వెక్టార్ బోర్న్ డిసీజెస్ ఐన మలేరియా డెంగ్యూ,చికె న్ గున్య, జికా వైరస్, ఫైలేరియా మరియు జపనీస్ ఎన్సెఫ లైటిస్ వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆశా ఏఎన్ఎమ్,అంగన్వాడీ కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు, స్థానిక సంఘాలు కలిసి ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.పాఠశాలవిద్యార్థులకు వ్యాధుల నివారణపై ఆరోగ్య విద్య ఇచ్చే కార్య క్రమాలు చేపట్టాలని సూచించారు.తాగునీటి మూలాల పరిశుభ్రత క్లోరినేషన్,పారిశుధ్య నిర్వహణ వంటి అంశాల్లో పంచాయితీలు,గ్రామ నీటిపారుదల శాఖలు చురుకుగా వ్యవహరిం చాలన్నారు.నీటి శాంపిళ్లను పరీక్షించి వాటిలో క్లోరిన్ స్థాయిలు,బ్యాక్టీరియా ఉనికిని నిర్ధారించాల్సిన అవసరం ఉందన్నారు.జిల్లా ప్రజల ఆరోగ్యం మరియు భద్రతకు సంబంధించి వర్షాకాలాన్ని సురక్షితంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలందరూ ప్రభుత్వ సూచనలను పాటించి, తమ చుట్టూ పరిశుభ్రతను పాటించి ఆరోగ్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. యం.మనోహర్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులకు స్పందించేందుకు జిల్లా,24 గంటల క్విక్ రెస్పాన్స్ టీమ్స్ను ఏర్పాటు చేయడం జరిగింది తెలియచేసారు. ప్రవాహ ప్రాంతాల్లో తగిన హెచ్చరికలు పెట్టాలని సూచించారు.అలాగే జిల్లా కేంద్రం లో 24 గంటలూ పనిచేసేలా కంట్రోల్ రూములు ఏర్పాట్లు చేయడం జరిగింది అని తెలియచేసారు.ఈ సందర్భంగా జిల్లా లోని సంబందిత శాఖలు ఐన మున్సిపాలిటీలు,పంచాయ తీలు, విద్యాశాఖ,బీసీ/ఎస్సీ/గిరిజన సంక్షేమ శాఖలు,ఐసీడి ఎస్ పంచాయతీరాజ్,ఆర్ డబ్ల్యూ ఎస్ తదితర శాఖలు తమ తమ స్థాయిలో సమగ్ర ప్రణాళికలు రూపొందించుకుని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తో సమన్మయం తో వాటిని అమలు చేయాలని కోరడం జరిగింది.ప్రతి శాఖ వారి సిబ్బంది,విద్యార్థులు, సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ముందుకు రావాలని సూచించారు. సమావేశంలో జడ్పీ సీఈఓ శోభారాణి,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి డిపిఓ సునంద,ఆర్ డబ్ల్యూఎస్ ఈఈ,కరుణాకర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి కృషి చేయాలి వెంకటేశ్వర్లు



**కోదాడ టౌన్, మే 29 ( ప్రజా జ్యోతి):** కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూర్యాపేట జిల్లా సిపిఐ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు పట్టణంలోని స్థానిక సిపిఐ కార్యాలయంలో గురువారం మండల నాలుగో మహాసభలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు ప్రజా సంఘాలను బలోపేతం చేసినట్లయితే మండలంలో ఉన్న అన్ని గ్రామాలలో కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేసుకునే అవకాశం ఉందని తెలిపారు, త్వరలో రానున్న స్థానిక ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ విజయం సాధించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అర్హులైన నిరుపేదలకు అందించాలని అలాగే ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాన్ని లబ్ధిదారులకే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు ల నిర్మాణాన్ని చేపట్టి లబ్ధిదారులకు అందజేయాలని కోరారు భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ మహాసభలు పంజాబ్ రాష్ట్రంలోని చండీగర్ రాష్ట్ర మహాసభలు రంగారెడ్డి జిల్లా మేడ్చల్ లోను జిల్లా మహాసభలు సూర్యాపేటలోనూ జరుగుతాయని ఈ సభలకు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు అనంతరం కోదాడ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకునా న్నరు మండల కార్యదర్శిగా బత్తినేని హనుమంతరావు సహాయ కార్యదర్శిగా పోతురాజు రాజేశ్వరరావు ఏడుగురిని కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు పోతురాజు సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏఐటీ యూసీ ప్రధాన కార్యదర్శి, జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ మండల కార్యదర్శి బత్తినేని హనుమంతరావు పట్టణ అధ్యక్షులు యస్ కే లతీఫ్ ఏ ఐ టు యు సి ప్రాంతీయ నాయకులు పోతురాజు సత్యనారాయణ గొట్టిముక్కల కోటి నారాయణ మాతంగి ప్రసాద్ ,గోసు నగేష్ సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# పైలెట్ ప్రాజెక్టు కింద మంజూరైన 65 ఇందిరమ్మ ఇండ్లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ : త్రిపాఠి



**చండూరు మే 29 (ప్రజా జ్యోతి)** గత పది సంవత్సరాల నుండి ఇల్లు లేక గుడిసెలో నివసిస్తున్నామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇందిరమ్మ పథకం కింద తమకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం సంతోషంగా ఉందని చండూరు మండలం ఉడతలపల్లికి చెందిన కుక్కల బొజ్జమ్మ ,ఓంకార్ లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో చెప్పారు. జిల్లా కలెక్టర్ గురువారం చండూరు మండలం, ఉడతల పల్లి గ్రామాన్ని సందర్శించి నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను ఆకస్మికంగా తనిఖీ చేసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కుక్కల బొజ్జమ్మ ,ఓంకార్లతో ముఖాముఖి మాట్లాడారు.ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం పట్ల ఎలా ఉందని? బేస్ మెంట్ బిల్లులు వచ్చాయా అని ప్రశ్నించగా ?తమకు ఇందిరమ్మ ఇల్లు రావడం సంతోషమని, ఇప్పటివరకు ఎలాంటి ఇల్లు లేకుండా ఉన్నామని, ప్రభుత్వం మాకు ఇల్లు మంజూరు చేయడం చాలా సంతోషంగా ఉందని, అంతేకాక బేస్మెంట్ బిల్లు కూడా వచ్చిందని తెలిపారు. ఇందుకు వారు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కాగా ఉడతలపల్లి గ్రామానికి 65 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, ఇప్పటివరకు 11 బేస్మెంట్లు పూర్తయ్యాయి. అంతేకాక ఇద్దరికీ బేస్మెంట్లకు సంబంధించిన బిల్లుల చెల్లింపు కూడా పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం 400 నుండి 600 స్క్వేర్ ఫీట్ లో ఉన్నవారికి బిల్లులు వస్తాయని ప్రభుత్వ నియమ నిబంధనలను మించి ఉన్న వారికి బిల్లులు వర్తించని స్పష్టంగా తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, ఇన్చార్జ్ ఆర్డిఓ రమణారెడ్డి, తహసిల్దార్ కిరణ్మయి తదితరులు ఉన్నారు.

# నేటి యువతరమే భావి సమసమాజ నిర్మాతలు

**- కన్వీనర్ ఉమా శంకర్, కో కన్వీనర్ మాధురి చంద్ర**


**- స్వామి రామనందలో అహల్యాభాయ్ శ్రీ శతాబ్ది జన్మదిన వేడుకలు**






**భూదాన్ పోచంపల్లి, మే 29 (ప్రజాజ్యోతి)** ఈ దేశానికి నేటి యువతరమే భావి సమసమాజ నిర్మాతలు అని భారతీయ జనతా పార్టీ నాయకులు అన్నారు. భూదాన్ పోచంపల్లి మండలంలోని జలాల్ పూర్ గ్రామంలోని స్వామి రామనంద తీర్థ సంస్థలో విద్యార్థుల సమక్షంలో అహల్యభాయ్ త్రీ శతాబ్ది జన్మదిన వేడుకలు మండల పట్టణ అధ్యక్షులు డబ్బికార్ సాహిష్, మేకల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి కన్వీనర్ ఉమా శంకర్ మరియు కో కన్వీనర్ మాధురి చంద్ర విచ్చేసి మాట్లాడుతూ అహల్యభాయ్ చేసిన కృషి వెలకట్టలేమని గుర్తు చేశారు. అహల్యభాయ్ ధైర్యం, శౌర్యం దేశ ఆడపడుచులకు ఒక ఉదాహరణ అని కొనియాడారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ మహిళలకు దేశంలో గౌరవాన్ని కల్పించడం కోసం ఆనాటి మహిళలను పరిచయం చేస్తూ వారి గొప్పతనాన్ని ప్రజలందరికీ అర్థమయ్యే రీతిలో వివరించాలన్న ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు అనే విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి భువనగిరి అసెంబ్లీ ఇంచార్జ్ చిక్క కృష్ణ చేనేత సెల్ జిల్లా కన్వీనర్ గంజి బసవలింగం జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మేకల చొక్కా రెడ్డి బిజెపి మండల కార్యదర్శి గంగాదేవి విజయ్ లక్కాకుల మాధవి గీతారెడ్డి పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేత



**భూదాన్ పోచంపల్లి, మే 29 (ప్రజాజ్యోతి)**ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలను గ్రామంలో గ్రామసభలు నిర్వహించి అర్హులైన వారిని ఎంపిక చేయాలని సీపీఎం నాయకులు మండలంలోని మెహర్ నగర్ గ్రామపంచాయతీ కార్యదర్శి యాదగిరికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నా యకులు కోట రమేష్ నరసింహ కోట భిక్షపతి నరసింహ కిష్టయ్య పాల్గొన్నారు.

## ఆకస్మిక తనిఖీ చేసిన జడ్పీ సీఈవో: బి. శ్రీనివాసరావు



**చండూరు మే 29 (ప్రజా జ్యోతి):** నల్గొండ జిల్లా చండూరు మండల ఎంపీడీవో కార్యాలయాన్ని గురువారం జిల్లా పరిషత్ సీఈవో బి. శ్రీనివాసరావు ఆకస్మిక తనిఖీ చేశారు. కార్యాలయంలో వారు రికార్డులు తనకి చేయడం తో పాటు కార్యాలయ సిబ్బందితో వారు మాట్లాడుతూ రికార్డులలో ఏమైనా లోటుపాట్లు ఉంటే సరి చేసుకోవాలని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి. యాదగిరి, సూపర్డెంట్ నరసింహ, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస చారి, జూనియర్ అసిస్టెంట్ కళ్యాణి, ఫాతిమా తో పాటు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్ల పై దాడిని ఖండిస్తూ "పోచంపల్లిలో ర్యాలీ"




**భూదాన్ పోచంపల్లి, మే 29 (ప్రజాజ్యోతి)** పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తాలో మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోటోగ్రాఫర్లపై దాడిని ఖండిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు దోర్నాల గణేష్ మాట్లాడుతూ బుధవారం రోజున మేడిపల్లిలోని ఒక పెళ్లిలో ఫోటోగ్రాఫర్లపై జరిగిన దాడి అమానుషమని ఫోటోగ్రాఫర్లు తన వృత్తిరీత్యా తన పని తాను చేసుకుంటూ ఉండగా కస్టమర్లకు సంబంధం లేకుండా ఇతర వ్యక్తులు వచ్చి మద్యం సేవించి మొబైల్ మొబైల్లో ఫోటోలు తీయాలని దాడులు చేస్తున్నారు. ఇట్టి దాడులను ఖండిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి మండల ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియోగ్రాఫర్ మండల అధ్యక్షులు దోర్నాల గణేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు చింతల రామకృష్ణ ఉపాధ్యక్షులు కేమ విష్ణుమూర్తి కోశాధికారి రవ్వ నవీన్ మాజీ అధ్యక్షులు గుద్దేటి పాండు సహాయ కార్యదర్శి మాచర్ల కృష్ణానందం చెరుపెల్లి లక్ష్మణ్ సకినాల సిద్దేశ్వర్ చెరుపల్లి గణేష్ ఎర్రవాల స్వామి పెండెం బాల్ లింగం దోర్నాల బాలరత్నం కంచిగట్ల జంగయ్య చెక్క మల్లేష్ రాయ బండి వెంకటాచారి దోర్నాల సదానందం దొడ్డమోని వంశీధర్ పుట్టపాక సంతోష్ మీసాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకర్లతో ప్రత్యేక సమావేశం

### చండూర్ ఎంపీడీవో బి. యాదగిరి



**చండూరు మే 29 (ప్రజా జ్యోతి):** నల్గొండ జిల్లా చండూరు ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఎంపీడీవో బి. యాదగిరి అధ్యక్షతన మండల స్థాయి బ్యాంకు మేనేజర్లు, కార్పొరేషన్ పర్సన్స్ తో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ఏర్పాటు చేసిన రాజీవ్ యువశక్తి నమోదు చేసుకున్న వారిపై బ్యాంకు మేనేజర్లతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీ ఓ, ఏపీఎం, అన్ని బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

# అడ్వకేట్ ప్రతాప్ పై దాడిని న్యాయవాదుల నిరసన



**మిర్యాలగూడ, మే 29,( ప్రజాజ్యోతి )** సూర్యాపేట జిల్లా తుంగతుర్తి కోర్ట్ లో ప్రాక్టీస్ చేస్తున్న అడ్వకేట్ బానోతు ప్రతాప్ పై ఈనెల 27న దాయాదులు భూమి వివాదం లో దాడి చేసి తీవ్రంగా గాయపరచడానికి ఖండిస్తూ గురువారం మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ప్రతాప్ భూ వివాదంలో కోర్ట్ నుండి ఇంజక్షన్ ఆర్డర్ తీసుకున్న కూడా దాడి చేయడం అన్యాయమన్నారు. సమస్య ఏదైనా లీగల్ గా చూసుకోవాలని దాడికి పాల్పడటం సరికాదన్నారు కాడికి పాల్పడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నేతిసత్యనారాయణ ,సెక్రటరీ భూపతి రెడ్డి ,సుండీ శ్రీనివాస్ ,కొంకావెంకన్న ,సాయి , ఇబ్రహీం ,మేక కుమార్ రెడ్డి ,పద్మయ్య పుల్ల రెడ్డి,పీఎస్ ప్రసాద్ స్వరాజ్యం,సుస్మిత, సైదులు,రామచంద్రుడు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వైడ్ ఆప్షన్ తో... వైల్డ్ గా దోచేస్తున్న అంతర్రాష్ట్ర కేటుగాడు

### - పెట్రోల్ బంకుల్లో సిబ్బందిని మభ్యపెట్టి మోసాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్,రిమాండ్



**మిర్యాలగూడ,మే 29,( ప్రజాజ్యోతి ):** మా వాళ్లకు ఆరోగ్యం బాగాలేదు... అర్జెంటుగా హాస్పిటల్ కు తీసుకువెళ్లాలి... దగ్గర్లో ఏటీఎంలు లేవు... దయచేసి డబ్బులు ఇవ్వండి అంటూ మాయ మాటలతో రద్దీగా ఉన్నటువంటి పెట్రోల్ బంకుల్లో సిబ్బందిని మభ్యపెడుతూ స్వైపింగ్ చేసి నగదు తీసుకున్నాక...సిబ్బంది దృష్టి మరల్చి స్వైపింగ్ మిషన్ నుంచి వైడ్ ఆప్షన్ తో తన ఖాతాలోకే తిరిగి నగదునుపంపించుకుంటూ వైడ్ ఆప్షన్ తో వైల్డ్ గా మోసాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర కేటుగాడిని గురువారం నాగార్జునసాగర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. ఈ విషయమై మిర్యాలగూడ డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కేసు వివరాలను డీఎస్పీ రాజశేఖర రాజు వెల్లడించారు. ఏపీలోని పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం రావిపాడు కు చెందిన అనాల శివ ఈనెల 16న నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ హైవే పక్కన ఉన్నటువంటి భారత్ పెట్రోల్ బంక్ కు వెళ్లి తన బావకు హెల్త్ బాగాలేదని కర్ణాటక బ్యాంక్ ఏటీఎం( డెబిట్ ) కార్డు ఇచ్చి మొదట రూ. 33,350, మరోసారి ,30,250 స్వైపింగ్ చేసి నగదు తీసుకున్నాడు. అనంతరం పెట్రోల్ బంకులో రద్దీగా ఉన్న సమయంలో సదరు నిందితుడు స్వైపింగ్ ( పీవోఎస్ ) మిషన్ తీసుకొని వైడ్ ఆప్షన్ ద్వారా డబ్బులను రిటర్న్ తన అకౌంటు లోకి చేసుకున్నాడు. బంకు యజమాని బొమ్మిరెడ్డి బ్రహ్మారెడ్డి బ్యాంకుకు వెళ్లి చెక్ చేసుకోగాఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో విజయపురి టౌన్ పోలీసులు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితున్ని అరెస్టు చేశారు. నిందితుడు శివ పై తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లో 33 కేసులు నమోదయినట్లు తెలిపారు. ఇతని నుంచి 6 డెబిట్ కార్డులతో పాటు రూ. 2 లక్షల నగదు, బైక్, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొని రిమాండ్ కు పంపినట్లు చెప్పారు. ఈ సమావేశంలో నాగార్జున సాగర్ సీఐ తేజావత్ శ్రీను నాయక్, ఎస్సై సంపత్ ఉన్నారు.

# మత రాజకీయాలు దేశానికి తగదు

### -నాగారపు పాండు సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు



**హుజూర్ నగర్ మే 29 (ప్రజా జ్యోతి)** దేశంలో బీజేపీ మత రాజకీయాలు చేస్తుందని ఈ దేశానికి ఇలాంటి రాజకీయాలు తగవన్నారు.గురువారం పార్టీ కార్యాలయంలో పల్లె వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన ప్రాంతీయ సమావేశంలో పాండు మాట్లాడారు బిజెపి మూడవసారి అధికారం లోకి వచ్చిన తరువాత రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ రాజ్యాంగాన్ని, మార్చాలని, మనువాద,కార్పొరేట్ విధానాలను అనుకూలంగా పాలన సాగిస్తుందన్నారు .మత,కార్పొరేట్ రాజకీయాలకు వ్యతిరేకంగా సీపీఎం పార్టీ నిరంతరం పోరాడుతుందన్నారు.ఈసమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం,షేక్ యాకూబ్,వట్టేపు సైదులు,మండలకార్యదర్శులు పోసనబోయిన హుస్సేన్,మాలోత్ బాలునాయక్,సీఐటీయూ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శీలం శ్రీను, ఎలక సోమయ్యగౌడ్,నాయకులు తుమ్మల సైదయ్య,అంబటి బిక్షం,తుమ్మాకొమ్మ యేనా, రేపాకుల మురళి,తురక వీరయ్య, చిన్నం వీరమల్లు,పిన్నపరెడ్డి వెంకటరెడ్డి,యానాల సుశీల,జుట్టుకొండ కలమ్మ, యానాల సోమయ్య, బద్దుల సైదులు,బోయిళ్ల అర్జున్,శీలం వెంకన్న,దిద్దల వెంకటేశ్వర్లు,నకినబోయిన శంభయ్య, మీసాల వీరబాబు,ఎస్కే జానీ,చింతకాయల పర్వతాలు, పాశం వీరబాబు,పంగా వెంకటి, చింతకాయల మల్లయ్య,ముశిని శంభయ్య,కిషోర్,ఎస్ బిక్షం, సెక్ కాశీం,ఎస్కే సైదా తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి రావద్దు గో బ్యాక్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

### - మునుగోడు మాజీ సర్పంచ్ ఫోరం మిర్యాల వెంకన్న

**మునుగోడు : మే. 29.ప్రజా జ్యోతి న్యూస్,** మండల కేంద్రంలోని మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్నఎమ్మెల్సీ కవితను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకోవద్దు అంటూ ఈ రెండు మూడు రోజుల నుండి ఎమ్మెల్సీ కవిత కాంగ్రెస్ పార్టీలో చేరుటకు కాంగ్రెస్ అధిష్టాన్ని కోరుతున్నట్లు వచ్చిన వార్తల ఆధారంగా ఎమ్మెల్సీ కవితను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకోవద్దని కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు మిర్యాల వెంకన్న కాంగ్రెస్ అధిష్టాన్ని కోరడమైనది ఎమ్మెల్సీ కవిత కాంగ్రెస్ పార్టీలోకి వస్తే ఆమె కాంగ్రెస్ పార్టీలో టిఆర్ఎస్ పార్టీకి కోవర్టుగా మారి కాంగ్రెస్ పార్టీని దెబ్బతీసే అవకాశాలు ఉన్నందున అదేవిధంగా ఆమె గతంలో పలు కేసులలో ఉన్నందున ముఖ్యంగా ఆమెని కాంగ్రెస్ పార్టీలోకి తీసుకుంటే కాంగ్రెస్ పార్టీలో పంచాయతీలు ఏర్పాటు చివరకు కాంగ్రెస్ దెబ్బతీసి టిఆర్ఎస్ లోకు పోవడం ఖాయం అందువలన కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ పార్టీలోకి తీసుకోవద్దని ప్రెస్ మీట్ ఆధారంగా కాంగ్రెస్ అధిష్టాన్ని కోరుచున్నాను మిర్యాల వెంకన్న మాజీ సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు



# దివ్యాంగులకు అంత్యోదయ కార్డులు గృహ నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం ఆదుకోవాలి

### - బిసి విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్

**మునగాల మే 29 (ప్రజాజ్యోతి):**-దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ యాదవ్ గురువారం నాడు మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగులకు 35 కేజీల బియ్యం అంతోదయ కార్డ్ పథకాన్ని ఆనాటి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టారనీ ఈరోజు చాలామంది దివ్యాంగులు అంత్యోదయ కార్డులు రాక చాలా ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ప్రతి దివ్యంగుడికి అంతోదయ కార్డు ఇవ్వాలన్నారు. ప్రతి దివ్యంగుడికి ఇందిరమ్మ ఇళ్ళను ఇవ్వాలని దివ్యాంగుల చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని ఉపాధి కోసం చేసుకున్న ప్రతి దివ్యంగుడికి లక్ష రూపాయ లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సమాజంలో దివ్యాంగులను చిన్న చూపు చూడరాదని వారు పట్ల గౌరవం మర్యాదలు ఉంచాలని ఆయన అన్నారు



# మతోన్మాదం తప్ప బిజెపికి ప్రజా సమస్యలు పట్టవు

- మునుగోడు15వ సిపిఐ మండల మహాసభకు హాజరైన సిపిఐ
- జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి..
- ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం




**మునుగోడు: మే.29.( ప్రజా జ్యోతి)** భారతదేశంలో మతోన్మాదాన్ని పెంచి పోషించడమే తప్ప దేశ ప్రజల సమస్యలు బిజెపి ప్రభుత్వానికి పట్టవని సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి ఆరోపించారు గురువారం సిపిఐ 15వ మహాసభను మండలంలోని సింగారం గ్రామంలో ఏర్పాటు చేశారు ఈ మహాసభకు ఆయనతోపాటు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం హాజరయ్యారు ముందుగా అమరజీవి కామ్రేడ్ జినుకుంట్ల సాయిలు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఆవిష్కరించి అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన మహాసభలో పల్లా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ. దేశంలో బిజెపి ఎంఐఎం సహకారంతోనే మూడోసారి అధికారంలోకి వచ్చిందని ఎంఐఎం పార్టీకి బిజెపికి లోపాయికరంగా ఒప్పందాలు ఉన్నాయని అన్నారు. గత కొన్ని రోజులుగా నక్సలైట్ల స్థావరాలు పై గురిపెట్టి విదేశీ శత్రువుల మీద దాడి మాదిరిగానే నక్సలైట్లను హతం చేస్తున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిడిపికి ప్రతిపక్షంలో ఉన్న వైయస్సార్సీపీకి ఈ రెండు బిజెపి సపోర్ట్ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రంగారెడ్డి పాలమూరు ప్రాజెక్టుకు నిధులు కేటాయించకుండా ఆంధ్రాలో కొత్త భనక చర్ల ప్రాజెక్టు నిర్మించేందుకు నిధులు మంజూరు చేయడం దారుణం అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించకుండా ఆంధ్ర రాష్ట్రంలో నూతనంగా నిర్మించబోయే ప్రాజెక్టుకు వ్యతిరేకంగా పోరాడేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంలో ఉన్న బిజెపి సహకరించడం లేదని పేర్కొన్నారు. బిజెపిని ఓడించేందుకు కాంగ్రెస్ పార్టీతో లౌకికవాదంగా సిపిఐ పనిచేస్తుందని అన్నారు.......

**యురోనియం కోసమే నక్సల్స్ పై దాడి....**

**ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం...**

ఖమ్మం భద్రాచలం చత్తీస్గఢ్ అడవులలో యురోనియా తవ్వకాల కోసం అడవిలో ఉన్న నక్సల్స్ ను ఏకతాటిగా బిజెపి ప్రభుత్వం హతం చేస్తున్నారని అన్నారు. నక్సల్స్ ని హతమార్చకుండా ప్రజా సంఘాలతో బిజెపి ప్రభుత్వం చర్చలు జరపాలని అన్నారు. గత 12 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ కార్పొరేట్ సంస్థలను సపోర్ట్ చేస్తూ దేశంలో మత విద్వేషాలను రెచ్చగొడుతుందని అన్నారు. దేశంలో ఉన్న మౌలిక సమస్యలు నిరుద్యోగ సమస్యలు పరిష్కారం చేయకుండా సామాజిక న్యాయానికి వ్యతిరేకంగా మత విద్వేషాల పరిపాలన కొనసాగిస్తుందని మండిపడ్డారు రైతులకు వ్యతిరేకంగా బిజెపి ప్రభుత్వం వ్యవసాయ చట్టాలు తీసుకువస్తే దేశవ్యాప్తంగా రైతాంగం కదిలి ఢిల్లీలో ఆరు నెలల పాటు ధర్నాలు రాస్తారోకాలు చేయడం వల్ల మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేసిందని గుర్తు చేశారు. సిపిఐ 100 సంవత్సరాల కాలంలో నల్గొండ జిల్లాలో రావి నారాయణరెడ్డి సాకలి ఐలమ్మ ఇలా అనేకమంది అసమాన త్యాగాలు చేశారని అన్నారు నల్లగొండ జిల్లా అనగానే ఎర్రజెండా కేంద్రంగా భారతదేశంలో నల్లగొండ జిల్లా ప్రసిద్ధి గాంచిందని అన్నారు నల్గొండ జిల్లాలో మునుగోడు నియోజకవర్గం కూడా అనేకమంది కమ్యూనిస్టు కార్యకర్తలు అసమాన త్యాగాలతో ముందుకు పోతున్నారని అన్నారు. ప్రస్తుతం రాజకీయ నాయకులు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ మారుతున్న పరిస్థితి ఎర్రజెండాను పట్టిన ప్రతి నిరుపేద కార్యకర్తలు పార్టీలు మారకుండా నిరుపేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండాను పట్టుకొని నీతి నిజాయితీగా పనిచేస్తున్నారని అన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో పోటీచేసి విజయం సాధించాలని అన్నారు. ఈ సమావేశం మండల కార్యవర్గ సభ్యుడు ఉప్పునూతల రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ మండల మహాసభలో ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కురుమిద్ది శ్రీనివాసులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురుజ రామచంద్రం, బులుగురి నరసింహ, తీర్పారి వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు సురిగి చలపతి, బొమ్మర గోని లాలయ్య, సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, మాజీ జెడ్పిటిసి గోస్కొండ లింగయ్య,మండల సహాయ కార్యదర్శి మందుల పాండు, మండల కార్యవర్గ సభ్యులు బండమీది యాదయ్య, దుబ్బ వెంకన్న, ఈదులకంటి కైలాస్, వనం వెంకన్న, ఎండి జానీ, బులుగూరి వంశీకృష్ణ, బండారి శంకర్, తదితరులు పాల్గొన్నారు...



# రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలి. అశోక్



**నాగారం మే 29 ప్రజా జ్యోతి.**సూర్యాపేట జిల్లా నాగారం మండలం లోరైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉండాలని. నాగారం మండలం ప్రత్యేక అధికారి అశోక్ అని అన్నారు. గురువారం మండల కేంద్రంలోని విత్తన దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేసి విత్తనాలను పరిశీలించి. అనంతరం మాట్లాడుతూ.మండలంలోని రైతులందరికీ నాణ్యమైన విత్తనాలను అమ్మాలని, సమయానికి అనుగుణంగా విత్తన కొరత రాకుండా విత్తనాలను అందుబాటులో ఉంచాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ విత్తనాలను వాటి ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువ రేటుకు అమ్మకూడదని తెలియజేశారు.లైసెన్స్ కలిగిన డీలర్ వద్ద నుంచి, బిల్ తీసుకొని మాత్రమే రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలని తెలియజేశారు. పక్క రాష్ట్రాల నుంచి విత్తనాలు తీసుకొవద్దు అని, నకిలీ విత్తనాలు, లూజు విత్తనాలు అమ్మే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని రైతులను సూచించారూ. అనంతరం స్కూల్ యూనిఫారం స్టిచ్చింగ్ కేంద్రాన్ని సందర్శించి పాఠశాలలు ప్రారంభం కావడం కంటే ముందే యూనిఫాంలో తయారు చేయాలని వారి నీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ హరి కిషోర్ శర్మ ఎంపీడీవో మారయ్య వ్యవసాయ అధికారి కృష్ణ కాంత్ , మండల విద్యాధికారి ప్రభాకర్

## ఖరీఫ్ సీజన్ కు ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్ష సమావేశం.

**మునగాల మే 29 ప్రజా జ్యోతి):-** వానాకాలం(ఖరీఫ్) 2025 సీజన్ కి ముందస్తు ఏర్పాట్ల గురించి మునగాల మండలం లోని అన్ని సహకార సంఘాల సిఈఓ లు, సిబ్బంది తో మండల వ్యవసాయ అధికారి బి. రాజు, మునగాల రైతు వేదిక లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సీజన్ కి యూరియా మరియు ఇతర ఎరువుల కొరత రాకుండా ముందస్తుగా మార్క్ఫెడ్ కి నగదు జమచేసి, ఎరువులు తెప్పించాలని, స్టాక్ రిజిస్టర్ లు, బిల్ బుక్ లు, ఈ-పోస్ మెషిన్ ల ద్వారా యూరియా అమ్మాలని, రైతులకు సరిపడు యూరియా ముందుగానే తెప్పించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అవసరం అయితే ఇంకా కొన్ని గోడౌన్ లు ఏర్పాటు చేసుకొని, ఎక్కడి రైతులకు అక్కడే పంపిణీ చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో సహకార సంఘాల సిఈఓ లు, బసవయ్య, శ్రీనివాసరావ్, ప్రవీణ్, సుధాకర్ లు సిబ్బంది గణేష్, గోపి, ఎల్లయ్య పాల్గొన్నారు.




# డివైఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక.




**మునగాల మే 29 ప్రజా జ్యోతి):-** మునగాల మండల కేంద్రంలో జరుగుతున్న డివైఎఫ్ఐ 8వ మహాసభలలో అధ్యక్షకార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బచ్చలకూరి సురేందర్, కార్యదర్శిగా గడ్డం వినోద్ ని ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నుకున్న అధ్యక్ష కార్యదర్శులను పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

# గోవులను తరలిస్తున్న వాహనం సీజ్.

**-మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్.**



**మునగాల మే 29 (ప్రజా జ్యోతి):-** మునగాల పోలీస్ ఎన్ హెచ్ 65 ముద్దుల చెరువు స్టేజి దగ్గర గురువారం ఉదయం పెట్రోలింగ్ చేయుచుండగా కోదాడ వైపు నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న మహీంద్రా దోస్త్ వెహికల్ అనుమానంతో ఆపి చెక్ చేయగా అందులో మొత్తం 8 పశువులు ఉండి,రెండు మగవి ,ఆరు ఆడవి ఉండగా పట్టుబడి చేసి పోలీస్ స్టేషన్ తీసుకొచ్చి వెటర్నరీ డాక్టర్ చే చెక్ చేపించి అట్టి పశువులను జియాగూడ గోశాలకు తరలించి పశువుల కొన్నటువంటి వ్యక్తి పేరు తెలుసుకునగా కోదాడ టౌన్ కు సంబంధించిన షేక్ కాజా మొయినుద్దీన్ మరియు డ్రైవర్ పేరు తెలుసుకొన గా అనిల్ అని తెలిసినది పై ఇద్దరి పైన ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయనైనదనీ మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలి.

**-మండల స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ సీఈవో శిరీష.**



**మునగల మే 29 (ప్రజాజ్యోతి):-** మునగాల మండలం ప్రత్యేక అధికారి డిప్యూటీ సీఈవో శిరీష , మునగాల ఎంపీడీవో రమేష్ దీన దయాల్ , మునగాల మండల వ్యవసాయ అధికారి బి.రాజు తోపాటు మునగాలలోని విత్తన దుకాణాల లోని విత్తనాలను పరిశీలించి మండలంలోని రైతులందరికీ నాణ్యమైన విత్తనాల అమ్మాలని, సమయానికి అనుగుణంగా విత్తన కొరత రాకుండా విత్తనాలను అందుబాటులో ఉంచాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ విత్తనాలను వాటి ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువ రేటుకు అమ్మకూడదని తెలియజేశారు.లైసెన్స్ కలిగిన డీలర్ వద్ద నుంచి, బిల్ తీసుకొని మాత్రమే రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలని తెలియజేశారు. పక్క రాష్ట్రాల నుంచి విత్తనాలు తీసుకొవద్దు అని, నకిలీ విత్తనాలు, లూజు విత్తనాలు అమ్మే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని రైతులను సూచించారు.ఈ కార్యక్రమంలో రాజేష్, చలసాని ప్రసాద్, విజయ్ పాల్గొన్నారు

# షిరిడి సాయి మందిరంలో అన్నదానం.



**మునగాల మే 29 (ప్రజాజ్యోతి):-** మునగాల మండల కేంద్రంలోని హరిహర సుత అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలోని శిరిడి సాయి మందిరంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ కమిటీ తెలిపారు. ఈ అన్నదాన అన్నదాన కార్యక్రమాన్ని ప్రతి గురువారం దాతల సహకారంతో నిర్వహిస్తున్నామనీ అన్నారు. ఈ అన్నదాన కార్యక్రమం ప్రతి వారం జరిగే విధంగా దాతలు సహకరించాలని ఆలయ కమిటీ కోరారు.

# చిన్న భీమాతో వినియోగదారుడికి ధీమా:శివ కృష్ణ బాబు




**చిట్యాల మే 29(ప్రజా జ్యోతి)!** చిన్న మొత్తం భీమా ను కట్టినట్లయితే వినియోగదారుడు ధీమా గా ఉండొచ్చని ఎస్బిఐ రీజినల్ మేనేజర్ కే శివ కృష్ణబాబు అన్నారు. చిట్యాల మండలం వట్టిమర్తికి చెందిన పల్లపు వెంకన్న ఎస్బిఐ లో రూ. 1000 ప్రమాద బీమా పాలసీ ని కట్టారు. గత ఏడాది వట్టిమర్తి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం లో మృతి చెందారు. అయన పేరిట భీమా పాలసీ ఉండటం తో రూ. 20 లక్షల ప్రమాద భీమా మంజూరైనది. దానికి సంబంధించిన చెక్కును గురువారం చిట్యాల ఎస్బిఐ శాఖలో మృతుడి భార్య ముత్తమ్మ, కుమారుడు మహేష్ లకు రీజనల్ మేనేజర్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఎదో పనిమీద వెళు తుంటామని భీమా పాలసీ లేక ప్రమాద భీమా పాలసీ ని తీసుకున్నట్లయితే ప్రమాదవశాత్తు అనుకోని ప్రమాదం జరిగితే భీమా ఉన్నవారికి ప్రమాద భీమా వర్తిస్తుందన్నారు. దాంతో భీమా కలిగిన వ్యక్తి ప్రమాద భీమా డబ్బులు మంజూరవుతాయన్నారు. రూ. 1000 ప్రమాద భీమా కడితే రూ. 20 లక్షల భీమా వర్తిస్తుందని, వెంకన్నకు కూడా మంజూరైనాయని తెలిపారు. పాలసీ తీసుకున్న వెంకన్న ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడింది. ఆర్థికంగా వెనుకబడటం తో భీమా సొమ్ము ఎంతగానో ఉపయోగపడిందన్నారు. రూ. 1000 తో రూ. 20లక్షలు, రూ. 2000లతో రూ. 40 లక్షల భీమా వర్తిస్తుందని చిన్న మొత్తం తో భీమా పాలసీ తీసుకుంటే కుటుంబానికి ధీమా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు భీమా పాలసీని తీసుకోవాలని దాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తమ బ్యాంకు వినియోదారులకు కూడా ప్రమాద బీమా పాలసీని తీసుకోవాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో చిట్యాల ఎస్బిఐ మేనేజర్ ఎల్ దేవి వరప్రసాద్, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాసరావు, సిబ్బంది మహేందర్, ఆశ, శ్రీనివాస్, ఆకాష్, ప్రవీణ్, శ్రీకాంత్, లక్ష్మి పాల్గొన్నారు.

# శాస్త్రీయ పద్ధతిలో కులగణన సమాచారాన్ని సేకరించాలి

**- బీసీ నేత ధనుంజయ నాయుడు**



**మిర్యాలగూడ, మే 29,( ప్రజాజ్యోతి ):** శాస్త్రీయ పద్ధతిలో కుల గణన సమాచారాన్ని సేకరించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కేంద్ర ప్రభుత్వానికి సూచన చేశారుగురువారం మిర్యాలగూడ పట్టణం లోని బిసి భవన్ లో బీసీ హక్కుల సాధన సమితి ముఖ్య నేతల సమావేశం లో మాట్లాడుతూభారతదేశంలో ప్రభుత్వ అంచనా ప్రకారం 3000 కులాలు 2500 ఉప కులాలు ఉన్నాయన్నారు. భారతదేశంలో మనం చూస్తున్న కుల వ్యవస్థను జాతి అని అంటారని భారతీయ సమాజం సమగ్ర చిత్రాన్ని రూపొందించాలన్నా, సమాజంలో సామాజిక ఆర్థిక వెనుకబాటు తనాన్ని నిర్మూలించిఅసమానతలు తగ్గించాలన్నా,దేశంలో కుల నిర్మూలన చేయాల న్నా, వనరుల సమాన పంపిణీ , పథకాల రూపకల్పనకు కులాల సమగ్ర సమాచారం అవసరమని అన్నారు.దేశంలోమొట్టమొదటిసారిగా 1872లోనే జనాభా లెక్కల సేకరణ ప్రారంభం అయ్యాయని సామాజిక ఆర్థిక కులగణ న మొట్టమొదట 1931 లో నిర్వహించారని పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లోని భారతీయ కుటుంబాల ఆర్థిక స్థితిగతులపై సమాచారం సేకరించడం, పేదరికం సూచికలు గుర్తించడం లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. కానీ స్వాతంత్ర్యం అనంతరం 1951 తర్వాత జాతీయ ఐక్యతన ు పెంపొందించ డానికి అప్పుటి ప్రభుత్వం కుల గణన సేకరణను నిలిపివేశారని అది మొద ు కొని ఈనాటి వరకు కులగణన రగపోవడంబాధాకరమని ఆయన అన్నారు. జనాభా ప్రాతిపదికన ప్రజలకు విద్య ఉద్యోగ రాజకీయాల్లో ప్రాధాన్యత లభించాలంటే శాస్త్రీయ పద్ధతులలో కుల గణన వివరాలు సేకరించి పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాల్సిన అవసరం ఉన్నదన్నారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఈ కుల గణన ఎంతోఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఆయన వెంట బీసీ నాయకులు చేగొండి మురళి యాదవ్, జ్వాలా వెంకటేశ్వర్లు,చిలక రాజు శ్రీను,యల్లబోయిన సింహాద్రి,ఉల్లెందుల దుర్గయ్య ఉన్నారు.

# పదవ తరగతి ఫలితాలలో రెండో ర్యాంక్ సాధించిన యశ్వంతును అభినందించిన గ్రామస్తులు

**నడిగూడెం మే 29, ప్రజా జ్యోతి:** సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం రత్నవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివి పాఠశాలలో రెండో ర్యాంకు సాధించిన గుండు యశ్వంత్ తండ్రి సీతారాములుకు విజయీభవ ట్రస్ట్ కోదాడ వారు సినీ హీరో సుమన్ చేతులమీదుగా అవార్డును ప్రశంస పత్రాన్ని అందజేశారు. అవార్డు వచ్చినందున యశ్వంత్ ను తల్లిదండ్రులు మరియు వారి బాబాయి గుండు వెంకట్ గౌడ్, మరియు నందిగామ రామారావు పోలంపల్లి వెంకటేశ్వర్లు, గుండు వెంకటేష్ పోలంపల్లి నరసింహారావు గ్రామస్తులు తదితరులు అభినందించారు.



# పంట మార్పిడి,ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన-ఏఈవో దండెంవిజయాచంద్ర



**నిడమనూరు,మే29( ప్రజాజ్యోతి):**రైతులకు పంట మార్పిడి,ప్రత్యామ్నాయ పంటలపై ఏఈవో దండెంవిజయాచంద్ర అవగాహన కల్పించారు.గురువారం నిడమనూరు రైతు వేదికలో నిడమనూరు క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి దండెంవిజయాచంద్ర మాట్లాడుతూ రైతులకు పంట మార్పిడి, ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన సదస్సు లో భాగంగా రైతులు ఈ వానాకాలంలో కాలువ నీళ్లు రాని పక్షంలో వరికి పంటకు ప్రత్యమ్నాయంగా కంది, పెసర, మినుము సాగు చేయడం ద్వారా భూసారం పెంచుకోవడంతో పాటు నీటి ఆదాఅవుతుందన్నారు.అదేవిధంగా రైతులు విత్తనాల ఎంపిక చేసుకోనేటప్పుడు అధిక దిగుబడి రకాలు ఎంచుకోవాలన్నారు.దాని ద్వారా మంచి దిగుబడులు సాధించి లాభాలు పొందవచ్చున్నారు.అదే విధంగా పట్టా కల్లి ఉన్న ప్రతి రైతు పార్మర్ రిజిస్టర్ చేసుకోవాలన్నిర.పార్మల్ రిజిస్టర్ ద్వారా కేంద్రప్రభుత్వ పథకాలు, పిఎం కిసాన్, ఫసల్ భీమా పథకంలూ అన్ని కేంద్ర పథకాలు రైతులకు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, ఇంద్రారెడ్డి, నర్సింహ్మారెడ్డి, కోటేశ్వరరావు, రైతులు , తదితరులు,పాల్గొన్నారు.

# మాడుగులపల్లి చెక్ పోస్ట్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**జిల్లాలో ప్రత్యేక చెక్ పోస్ట్ లను ఏర్పాటు**

**ప్రతి వెహికల్ ను క్షుణ్ణంగా తనిఖీ చేయాలి**

**పశువులను అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు**





**నల్గొండ మే 29,(ప్రజా జ్యోతి)**రానున్న బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల అక్రమ రవాణాను అరికట్టడానికి జిల్లాలో ప్రత్యేక చెక్ పోస్ట్ లను ఏర్పాటు చెయ్యాలనిఎస్పీ అన్నారు. అలాగే పశువుల అక్రమ రవాణా జరుగకుండా అప్రమత్తంగా ఉండాలనీ సిబ్బందినీ ఆదేశించారు. విధుల్లో అప్రమత్తంగా ఉంటూ ప్రతి వెహికల్ ను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అన్నారు. జిల్లాలో చెక్ పోస్టుల వద్ద 24 గంటలు పోలీసు సిబ్బంది పర్యవేక్షిస్తూ, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చెయ్యాలని ఎవరైనా చట్టవిరుద్ధంగా పశువులను అక్రమ రవాణా చేయడానికి ప్రయత్నిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్పీ అన్నారు. అలాగే పశువుల క్రయ విక్రయాలు జరిపే రైతులు మరియు వ్యాపారులు సంబంధిత గ్రామ పంచాయతీ లేదా మునిసిపల్ అధికారులచే ధృవీకరించబడిన రశీదులను తప్పనిసరిగా కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు.

# నూతన తహసీల్దార్ కు శుభాకాంక్షలు తెలిపిన ఇంతియాజ్ అహ్మద్

**బీబీనగర్,మే 28 (ప్రజాజ్యోతి)**యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల నూతన తహసీల్దార్ గా,విధుల్లో చేరిన శామ్ సుందర్ రెడ్డి ని కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన మైనారిటీ జర్నలిస్ట్ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు,ఎండీ ఇంతియాజ్ అహ్మద్ ప్రధాన కార్యదర్శి ఎండీ ఇస్తియాక్ అహ్మద్..ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రెవెన్యూ కార్యాలయానికి వచ్చే ప్రజలతో మంచి సత్సంబంధాలు,కలిగిన తహసీల్దార్ శామ్ సుందర్ రెడ్డి ఎప్పటికప్పుడు ప్రజా సంక్షేమమే పరమావధిగా భావించి ప్రజల మరియు రైతుల అవసరాలను తీర్చుతున్నారని అన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అందించే పథకాలను ప్రజలకు వివరించి వాటిని సద్విని యోగం చేసుకునేలా చేస్తున్నారని అన్నారు. మరియు కార్యాలయానికి వచ్చే ప్రజలు ఇబ్బందులకు గురి కాకుండ మంచి సేవలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమం లో భువనగిరి మాజీ ఎంపిపి ఎర్ర కలమ్మ శ్రీరాములు,బంగారు చంద్రం తదితరులు పాల్గొన్నారు.

